శ్రీరామశతకము

SL NO. 706

13667

శ్రీరామశతకము

manuli param

ఇయ్యది మట్టిపూడి వాస్తవ్యులు

తాడేపల్లి శ్రీరాములుగారిచే

రచియింపఁబడి

నేషనల్ ముద్రణాలయంబున ముద్రింపఁబడినది.

మచిలీపట్టణము.

1925.

వెల 0-4-0.

శ్రీరామశతకము.

సీ॥ శ్రీరామ శ్రీరామ క్షితిజాత హృదయేశ
శ్రీరామ శ్రీరామ సురనుత ॥
శ్రీరామ శ్రీరామ ఘోరదైత్యవిరామ
శ్రీరామ శ్రీరామ చిన్మయరూప ।
శ్రీరామ శ్రీరామ నామమాహాత్మ్యము
శ్రీరామ శ్రీరామ ధారుణీశ ।
శ్రీరామ శ్రీరామ క్షీరసాగరవాస
శ్రీరామ శ్రీరామ శేషశయన
గీ॥ రామ మోక్షప్రదాయక కోమలాంగ ।
భక్తజన పారిజాత విశ్వప్రకాశ ।
[illegible] మూర్తివదాన్యశీల ।
విమలగుణధామ జానకీరమణ రామ ॥ 1

సీ॥ శ్రీమించు దశరథ క్షితినాథు సుతుడవై
మారీచ దానవు మదమడంచి,
గాధేయ యాగంబు గాచి గౌతమపత్ని
రక్షించి శివధనుర్భంగ మొసరి
గావించి వైదేహి కరమును జేపట్టి
భార్గవరాముని భంగపరచి ।
జనకునాజ్ఞను ఘోరవనములలో జొచ్చి
సతి గొంగిలిన దైత్యపతిని గూల్చి ।
గీ॥ పవనపుత్ర విభీషణ ప్రముఖులకును ।
నభయహస్త మొసంగి యర్థాంగిగూడి ।
పురముజేరిన సత్కృపాభరణదేవ ॥ విమలగుణ ॥ 2

సీ॥ పరుష సరళములు సరిగ నేరువ లేదు
శబ్దమంజరినైన జదువ లేదు ।
భాగవతపురాణ పఠన జేయగ లేదు
భారతసారంబు జూర లేదు ।
శాస్త్రములందు వాసనయేని శూన్యంబు
వేదముల్ సదువగా వినను లేదు ।
యతి గణ ప్రాసము లసలె చూడగ లేదు
లక్షణంబున మంచిశిక్ష లేదు ।
గీ॥ భక్తి గల్గుట బద్యముల్ వ్రాసినాడ ।
దనరు లోపములెన్నంగ దరమె నాకు ।
దప్పులున్నను నీభక్తి తక్కువగునె । విమలగుణ ॥ 3
సీ॥ ఎవ్వాని సన్నామ మెదస్మరించుచుదాటె
మహితవారాన్నిధి మారుతియును ।
నెవ్వానిహస్తమం దీశ్వరు చాపంబు
బెండు కైవడి పిండి పిండియయ్యె ।
ఎవ్వాని పాదము లిట్టె పట్టినమాత్రి
పృథ్వీశుడయ్యె విభీషణుండు ।
ఎవ్వాని రణభేరి చెవ్వలలోనద్దై
త్యులకు నకాలమృత్యువుగదనరు ।
గీ॥ నెవనికరుణనుగోరిమునీంద్రులెల్ల ।
భూరితపములగావించిముక్తిగాంతు ।
రట్టిమహితాత్ము నసఘు నిన్నాశ్రయింతు । విమల ॥ 4
సీ॥ సంగీతమున నిన్ను సంతోష పెట్టంగ
నారదుండనుగాను నీరజాక్ష ।
నీసచ్చరిత్రముల్ వ్రాసి మెప్పునుబొంద
వాల్మీకిగాను పావనచరిత్ర ।
నీపాదకమలముల్ నిరతంబు భజియింప
బవన పుత్రుడగాను పరమపురుష ।

పిల్లను నీకిచ్చి పెండ్లి చేసెదనన్న
జనకరాజునుగాను సన్నుతాంగ ।
గీ॥ నిన్ను మెప్పించువిధమేను నేరనైతి ।
భక్తిసులభుండవనివిందు భజనజేసి ।
యైన నీదయ నొందగా బూనువాడ । ।విమల ॥ 5

సీ॥ వైనతేయుని నీదు వాహనంబుగ జేసి
పన్నగంబును మంచి పాన్పుజేసి ।
యంభోధి మధ్యంబు నావాసముగ జేసి
రత్నంబులెల్ల హారములుజేసి ।
పద్మాలయను నీదు పట్టంపు సతిజేసి
వానరోత్తముని సేవకునిజేసి ।
నిన్ను జేరెడి మార్గమెన్న భక్తినిజేసి
తలపులోననజగత్రియము జేసి ।
గీ॥ దుష్టజనులను శిక్షించి శిష్టజనుల ।
కండగా నెల్లవేళల నఖిలజగము ।
లేలుచున్నట్టి శ్రీరామ మేలునీకు । విమలగుణ ॥ 6

సీ॥ నే వసించెడిభూమి దేవకోసలమైన
పాలించు పతి రామభద్రుడైన ।
దివ్య పతివ్రతాతిలకము సీతమ్మ
నీరాణియైనచో నీరజాక్షు ।
యువరాజుకవ్వైన నవనీశు తమ్ములు
శత్రుఘ్నభరతలక్ష్మణులునైన ।
సేనాధిపతి నీకు సేవకుండైన పెద్ద
వాలంబు గల్గు పావనియుయైన ।
గీ॥ నిడుములెల్లను సతుల నెన్నడుములగును ।
దుష్టచేష్టలు నామాంవశిష్టములగు,
దోషజాలంబు మృగతృష్ణతోయమగును । విమల ॥ 7

సీ॥ గోపకాంతలగూడి గోలజేసితివన్న
నహిరాజుపై నాట్యమాడినావు ।
పురములోగలవెన్న బొట్టబెట్టితివన్న
దుష్టాసురులనెల్ల ద్రుంచినావు ।
అంబుజాస్యలచీర లపహరించితివన్న
నవనీపతుల గర్వ మడచినావు ।
పసులకాపరివౌచు బ్రతికినావని యన్న
సద్భక్తులకు ముక్తి సలిపినావు ॥
గీ॥ కరము వ్యభిచారి చోరుండు గలుషమతియు ।
బసులకాపరియని నిన్ను బలుకనేమి ।
యున్న మహాత్మ్యమునకేది యుత్తరంబు । విమల ॥ 8

సీ॥ సురల స్వర్గాలయచ్యుతులను గావించి
దిక్పాలవరుల బంధించివైచి ।
లోకముల్ మూడును నేకాతపత్రంబు
గానేలు బలిదైత్యు గర్వమడచు ।
కొఱకు వామనుడవై కోరినదానంబు
వా డొసంగుటనేర్చి వడుగుమాడ్కి ॥
మూడడుగులనేల వేడిన నీకిచ్చె
భూమిపై నాకసంబునను రెండు ॥
గీ॥ పాదములమోపి మూడవపాదమునకు ।
స్థలము గోరిన బలి తన తలనుజూప ।
వాని పాతాళమున ద్రొక్కివైచినావు । విమల ॥ 9

సీ॥ ఇంద్రారివైయున్న హేమకశిపునకు
బ్రహ్లాదసూనుండు ప్రభవమయ్యె ।
హరిభక్తిపరుడైన నాత్మజు జనకుండు
బహువిధంబులబట్టి బాధజేసె ।
పర్వతంబులనుండి పడద్రోసె నేలకు
గజయూధములు ద్రొక్క గనులజూచె ।

విషంబు బెట్టించె విఫలమనోరథుఁడగుచు
స్తంభంబున హరినిజూపు ॥
గీ॥ మనుచు గదతోడ వేసిన నతిభయంక ।
రాకృతిని నారసింహుండనగుచు దైత్యు ।
జంపి ప్రహ్లాదుగాచిన సారసాక్ష । విమలగుణ ॥ 10

సీ॥ వెలలేని కానుక ఫలములనీకిచ్చె
బడతి భక్తికి మోసపడకుమయ్య ।
కాసుచేయని పచ్చికటికెయడుకులిచ్చె
నా కుచేలుని భక్తి కానపడకు ।
తనది కాని సుగంధమును మేనబూసెను
గుబ్జభక్తికి దెల్వి గోలుపోకు ।
స్వార్థపరుండౌచు సామజంబులరాజు
మొఱలిడుదానికి మోసపోకు ।
గీ॥ పరమనిష్కామ మతినౌచు బ్రస్తుతింతు ॥
వెలగణింపగరాని నీపేరుజెప్పి ॥
దానపాత్రుండనో కానో తలచిచూడు। విమలగుణ ॥ 11

సీ॥ ఉచితాసనంబు నీకొసగెద భక్తితో
రత్నహారంబు లర్పణముసేతు ।
నీపఠంబును దెచ్చి యాపీఠమునునుంచి
పూలగుత్తులతోడ బూజసేతు ।
రామనామము మంత్రరాజంబుగా జేసి
నిర్మల బుద్ధితో నిన్నలంతు ।
గోరిన కోర్కెలవ్వారిగా నిచ్చెడి
దాతవు గాన నన్నయనుజూచి ।
గీ॥ పరులనాసించు నఘముకు బాలుపడక ।
కలిగినంతలో బ్రతుకును గడపునట్లు ।
వరము గైసేయు ఖ్యాతిగాబ్రదుకుదునని। విమల ॥ 12

సీ॥ సంతోషమును బట్టజాలక నవ్వుదు
నీవు గన్నులకు గాన్పించునెడల ।
మునిగిపోయిన దుఃఖమున గ్రుంగుడనై యుందు
నెపుడు కన్పింతువో యీశయనుచు ।
రామ మంత్రంబును నామది స్మరియించి
సంతుష్టినొందుదుగొంతవఱకు ।
నేమూలనుండి నీవేవేళ వత్తువోయంచు
దిక్కుల బరికించుచుందు ।
గీ॥ నళినదళనేత్ర నిను బాయ వెలితియగును ।
నీవు గలిగిన నాకేమొ నిండుసుమ్ము ।
నీకు భక్తుడసుమ్ము నన్ గృపనుగనుము ॥ విమల ॥ 13

సీ॥ రామ రామా యంచు వేమారుపలికెడి
జిహ్వాకెంతయు మోక్షసిద్ధియంట ।
పద పద యని గుళ్ళపజ్జకు నన్నీడ్చు
పాదంబులకు మోక్షపదవియంట ।
చూడు చూడు మటంచు జూపించుచుండునీ
గన్నులకును మోక్షకాంక్షయంట ।
పూజసేయుమటంచు బోధించి పూజించు
హస్తంబులకు మోక్షమాసయంట ।
గీ॥ ఆతతంబున స్మరియించు చేతమునకు ।
మోక్షమేనట వేఱొండు ముట్టబోదు ।
ఈయనాచేతగాదు నీవేనియిమ్ము। విమల ॥ 14

సీ॥ రామచంద్రుడు నాకు రక్షకుండనియుందు
రామచంద్రుని కృపారసముగొందు ।
రామచంద్రుని సత్కథామృతంబును గ్రోలి
రామచంద్రునికీర్తి బ్రస్తుతింతు ।
రామచంద్రుని పాదరాజీవములవ్రాలి
రామచంద్రియని ప్రార్థనము సేతు ।

రామచంద్ర మహాత్మ రాక్షసాంతక శౌరి
రామచంద్ర ఉరగరాజశయన ।
గీ। రామచంద్ర మామక మనోరథములిచ్చు
రామచంద్ర ధరిత్రి నిక్షేమమిమ్ము
రామచంద్ర నీలాంబుదశ్యామ యనుచు । విమల ॥ 15

సీ॥ వాచవులగు నెసద్వన్యఫలావళుల్
మధురసంబులు మద్యమాంసములును ।
ధర్మనీయులై కరస్పర్శనంబున మేను
పులకరించెడి ముద్దు పుష్పభోగ్యములు ।
వందనీయులై సర్వవసుధాతలైకాధి
పత్యంబు వహియించు పార్థివులును
గుశలమిచ్చునె యెందు గుక్షింభరత్వంబు
కైనేర్చు నాల్గుముక్కలును జగతి ।
గీ॥ రామనీనామ సన్మధుధ్రవముపోలె ।
భవ్య మోసీప్రసన్న రూపంబుభంగి ।
సాధుజనులట్లు సత్కథాశ్రవణమట్లు। విమల ॥ 16

సీ॥ ప్రత్యూషమున లేచి రామ రామాయంచు
నిన్ను సద్భక్తిధ్యానించుచున్న ।
నుర్విదానొనరించు సర్వకార్యంబులు
నీయంకితంబుగా జేయుచున్న ।
సుఖ దుఃఖములపట్ల సుంతచలింపక
నెమ్మనంబున నిన్నె నమ్మియున్న ।
స్వార్థపరుడుగాక హరిసమర్పణమంచు
దనకున్నదానిలోదాచకున్న ।
గీ॥ వాని ధన్యత జెప్పగావలెనె భువిని ।
దిరిగి జన్మములేదు ముక్తియునుగలదు ।
కరతలామలకముగ నీకరుణతోడ। విమల ॥ 17

సీ॥ ముజ్జగంబుల బేరు మోసియున్నది మందు
వెలలేని సర్వత్రగలమందు ।
నా చుపాముఖివంబు దలకెక్కెడీమ దు
నేలుకొట్టుకు మంచి మేలుమందు ।
కర్గ గాఢ్యంబుల కోట దీసెడి మందు
చికటి వెలుతురుసేయు మందు ।
కలికాఘ కెలలకే గయుగ జేసెడి మందు
ఘన సముద్రములింక గలదు మందు
గీ॥ వాని కీసుం బేరొ్కనవలయునేల ।
భవ మహావ్యాధికిదియె దివ్యమగు మందు ।
అనుచు జాటింతు నీపేరు జనులువినగ । విమల ॥ 18

సీ॥ బాల భక్తుడైన ప్రహ్లాదు గష్టముల్
దొంతఱలైయున్న దొలగి జేసె ।
గౌతమమహాసింధుర్ ఘన పర్ణశాలలో
రమణిగాజేసె గుండ్రాయి నొకటి ।
శతయోజనోరు విస్తారంబుగా నున్న
వారాశి నింకించె వసుధలోన ।
పగిపోయిన కుబ్జ బరనిమేషములోన
బంచాస్త్ర బాణాగ్ని పంటజేసె ।
గీ॥ నెన్ని దృష్టాంతములనేని యెంచువాడ ।
పని విశేషము వెల కడు స్వల్పమగుట ।
గొనుడు మీరలటంచు నీగొప్పపేరు । విమల ॥ 19

సీ॥ బొందితో గైలాసమొంద వాంఛింపకు
డల త్రిశంకునిరీతి యగుదురేమొ ।
కుంభకర్ణునిమాడ్కి గోరబోకుడు నిద్ర
చెప్ప సాధ్యముగాని చేటుగలుగు ।
హరి రూపనాశంబు నర్థింపకుడు హేమ
కశిపువోలెను దాన కష్టమగును ।

అసుర నాయకునట్లు లమృతముఁ ద్రాగకుండు
నాశంబుగలుగు దురాశవలన।
గీ॥ హరినిమాత్రము జూచి పసనుగునెడల।
సకల సౌఖ్యంబులును దాన సబ్బిమీరు।
గానుడట నమ్ము జాటించు జనులు వినఁగ। విమల॥ 20

సీ॥ నీ లసన్నామంబు నే స్మరించిన జాలు
జెన్ని నాగనుగొన్న వేదనగుదు
నీ మేని గంధంబు నెమ్మి సోకినజాలు
గమలబాంధవుగాంచు కమలమగుదు
నీ దివ్యరూపంబు నే జూచినంజాలు
గలువ జేసిని జూచు కలువనగుదు
నీ శోభితాపంబు నేర్పు గల్గిన జాలు
నానవచ్చిన కృషీవలుడ నగుదు
గీ॥ మోము విప్పారు నిను గన్న ముదముతోడ
సతతరులంగూడి సంతోషమొంద వహింప
నిన్ను బోలిన వారలే నీరజాక్షు। విమల॥ 21

సీ॥ తలపని తలపుగా నిలజిక్కె నాకొక్క
రత్నంబమూల్యమై రాముడనగ
వన్ని బేహారంబు లాయన నిదిచెల్లు
సర్వసౌఖ్యంబుల నుర్వి గూర్చు
చెడుతలంపుల బుద్ధి జెరనీయకయుండు
సత్ప్రవర్తనమిచ్చి సాకుచుండు
సతతమారోగ్యంబు సంధించునదిగాక
బాధల దొలగించి భద్రమిచ్చు
గీ॥ దేహమెడబాయువెనుక ముక్తిఘటియించు
దనిపిడువారి పదుపాట్లు దెలసికొంటి।
నెపుడు విడువక దాచెద హృదయమందు। విమల॥ 22

సీ॥ పాపరతులు వేలు భాగవతోత్తము

డరుదుగా నుండును నరులయందు
నినుమెన్న నింటింట గనుపించునేకాని
కాంచనమరుదుగా గనులయందు
నూరూర వేయూరు భైరవస్వాములు
సింహమరుదు మృగశ్రేణియందు
జిల్లేడుపువ్వులు వెల్లికొల్లలుగాని
సంపెంగలరుదు పుష్పములయందు
గీ॥ నూరుపూరింట్లు విడి మేడ గోరినట్లు।
దోసకారుల సంఖ్యను మోసపోక।
జ్ఞాని మహనీయు సందర్శనంబు గోరు।విమల॥ 23
సీ॥ నివురుగప్పిన పండునిప్పును ముట్టిన
మలమలనందాక మాడిపోదె
తేనెపూసినకత్తి తియ్యదనము జుఱ్ఱ
నాలుక తునుకలై చీలిపోదె
గోముఖవ్యాఘ్రంబు గూర్మి సయ్యాటకు
గోరిన నిలువెల్ల గొఱికి తినదె
శబ్దంబువిని కప్పసంబంధియని పోవ
కప్పకూతల పాము ముప్పుగాదె
గీ॥ పరమసాధువులైన నీ భక్తవరుల
బట్టి బాధింపనెంచెడి పాపమతుల।
కెనయు దుర్గతులిట్టివంచెఱుగ తరమె।విమల॥ 24
సీ॥ సద్భక్తులకు శరచ్చంద్రకాంతికి ముందు
కాగడాదివ్వెలు కలుషమతులు
భక్తులనెడి భూరి పర్వతంబులముందు
చిలిపి గులకరాళ్ళు కలుషమతులు
హరిదాసులనియెడు నంభోనిధులముందు
జలబిందుపులు నిత్యకలుషమతులు
భక్తులనెడి దివ్యభవనంబులకు ముందు

వెలలేని పూరింప్పు కలుషమతులు
గీ॥ భక్తులఁ బొడి యెడి గజములపంక్తి ముందు।
కరుణ గనరాని దోమలు కలుషమతులు।
కలుషమతులకిహపరసౌఖ్యములు లేవు। విమల॥ 25

సీ॥ శ్రీమత్తో గొనుడంచు బిడికెడు బిచ్చంబు
బిచ్చగాండ్రకు నేను బెట్టలేదు।
అలఘు విద్యానిధుల్ పిలువక వచ్చిన
విచ్చేయుడని గౌరవించ లేదు।
అఖిలపాపంబుల హరియించు దివ్యమౌ
పుణ్యతీర్థములకుఁ బోవలేదు।
మహనీయు లేమున మంచిమాటలు చెప్ప
దనివితీరగ విను మనసు లేదు।
॥గీ భూమిలోపల వ్యవహారములను జక్క-।
బెట్టు సామర్థ్యమును దెల్పి వట్టిసున్న।
యెందు గొఱగాని వాడ నన్నేలుకొనుము।విమల॥ 26

సీ॥ కొసరు సంభావన గోరి యీయక యున్న
దిట్టు బ్రాహ్మణులట్లు దిట్టబోను।
ఇమ్ము అమ్మెన్నలను యడచి ఫలములేక
గొణుగు భిక్షుకులట్లు గొణగబోను।
ఎంత వ్యసనమున సంతృప్తిపడని య
త్రింటి యల్లునివోలె నేడ్వబోను।
ఇద్ది వంకాయ కొసరె గుమ్మడికాయ
యనునట్లు నే బేరమాడబోను।
గీ॥ నామభక్తికి నుచిత సన్మాన మిమ్ము।
చేసికొను పుణ్యమునకు మించిన ఫలమ్ము।
కలుగ నది కూడ గష్టమే నళిననేత్ర। విమల॥ 27

సీ॥ గోదావరీ పావనోదకంబుల గ్రుంక
మొసలి పట్టిచ్చె నంచసల భీతి।

తిరుపతి వేంకటేశ్వరుని గొల్చెదనన్న
నేడు కొండలును సేనెక్కలేను
కాశిలో విశ్వేశు గాంచి వచ్చెదనన్న
మూటగట్టినముల్లె మ్రుక్కలేను
వేదాద్రినరసింహు వీక్షింతుననియన్న
నీ భీకరాకృతియే భయము
గీ॥ రాముని గను కోర్కె మాత్రంబు గలదు।
హృదయమున నెంతొ భక్తియు నెలకొను
గుశలమొసగు మనాధుండ గూర్మిగలిగి। విమల॥ 28
సీ॥ దారిద్ర్యబాధను దగులకుండగ భాగ్య
భోగంబులున్నవి యోగివంద్య
ఇల బ్రిజ్ఞ సూపగా దెలివియున్నది నాకు
సంతోషమిచ్చెడి సదువు కలదు
వశియింప సౌధముల్ పలు గల్గియున్నవి
చుట్టాలు గలరన్ని చోట్లయందు
నీకేమితక్కువ నిక్షేపముగ భూమి
మనరాద యనిన నామాటవినుము
గీ॥ హరిని గనలేని దారిద్ర్యభరము గలదు।
తుష్టినొందగ నీకృపాదృష్టి లేదు।
నీవు కరుణింపకున్న నన్నియును వృధలు। విమల॥ 29
సీ॥ అపరాధముల నెన్నొ యజ్ఞానవశమున
జేసినాడ మనవి చిత్తగింపు।
తనయుడొనర్చిన తప్పులు జనకుండు
సైరింపకుండిన సైచువారె।
కాకులౌ లోకులు క్షమియించి రక్షింప
నీవు గాకెవ్వరు నేర్తురయ్య
ముష్టినెత్తిన బెట్టు ముత్తైదువనుగాక

విఫలుఁడై విశ్వస్త వేడదగునె

గీ॥ నన్ను రక్షింప గల్గిన నాథుఁడీవె
యనెడి విశ్వాసమున నిన్నె యడుగుచుంటి
ప్రేమయాచింప పెడమోము బెట్టబోకు। విమల॥ 30

సీ॥ ఒరుల వేడి యెఱుంగ నుర్వి పుట్టినదాది
నిన్ను జేరినవాడ సన్నుతాంగ
ఎన్ని సంపదలున్న నన్నిటికిని ముందు
నీకృప లేకున్న లోకమందు
గెలువ జాల నటంచు దెలిసి కొంటినిగాన
యాచించు టింతయు నీచమైన
నిన్ను వేడుటయన్న నీచంబు కాదంటి
పుట్టెడాసలు మది బెట్టుకొంటి
గీ॥ నిన్ను బోలిన మహనీయు నేను వేడి
వ్యర్థుడైతిని యన్నచో వాదుకలుగు
దండిగను నీకు మున్నున్న దాతపేరు ।విమల॥ 31

సీ॥ సంగీతమున సద్యశంబు గాంచెదనన్న
నింపుగా మురళి వాయించినావు
వీరుండనై ఖ్యాతి వెలసెదనని యన్న
శివ ధనుర్భంగంబు జేసినావు
వేదాంతినై పెద్ద పేరు తెచ్చెదనన్న
సవ్యసాచికి బోధ సలిపినావు
ధనవంతుడను కీర్తి దనరెదననియన్న
శ్రీకాంత నిల్లాలి జేసినావు
గీ॥ తుదకు వ్యభిచారినై పెద్దదొంగ నగుచు
జగతి నుతికెక్కుదు నటన్న సర్వమునకు
మున్నె యధికారివైతి నీపున్నె మేమొ। విమల॥ 32

సీ॥ నాకు గల్గినధార నాలుగు పద్యముల్

నీమీద జెప్పెద క్షేమమిమ్ము
నాపజ్ఞ కొలది ద్వన్న న్మధాకృతి జేసి
పటములుగా వ్రాతు బత్తెమిమ్ము
నా నేర్చిన విధాన గానమొనర్చెద
నీసచ్చరిత్రముల్ నేస్తమిమ్ము
నాయథాశక్తిమై నేయడ్డమును లేక
సేవజేసెదగాని జీతమిమ్ము

గీ॥ ఎపుడు నీయాజ్ఞ మెలగెద దృణమొ కణమొ
ముట్టజెప్పుము సంతోష పెట్టకున్న
చురుకు పుట్టదుసుమ్ము నీపరిచరులకు।విమల॥ 33

సీ॥ కాళీయు మర్దించి కల విషంబెల్లను
గ్రక్క జేసితివంచు గరమువిందు
గోవర్ధన నగంబు గోటితో పైకెత్తి
యింద్రు బరిభవించుటెల్ల విందు
వింతగా తరువుల విఱచి బాలుడవయ్యు
మోక్షమిచ్చితి వంచు మున్నెవిందు
శిశుపాల ముఖ్యుల జెండాడి లోకముల్
రక్షించితను గాథ రహినివిందు

గీ॥ నీమహా మహిమమిల వర్ణింపదరమె
నాకుగూడను నీదర్శనంబొసంగి
బ్రోవుమంచును బ్రార్థింతు బుణ్యపురుష। విమల॥ 34

సీ॥ మోక్ష మీయగ నీవు ముష్టి నెత్తగనేను
వరయు దాతవు నీవు యాచకుడను
పాలించు పతి నీవు పాలితుండను నేను
బితవు నీవును నీకు సుతుడ నేను
దురిత సంఘమునెల్ల దోలు దైవమునీవు
గడు భక్తి మ్రొక్కు దాసుడను నేను

జ్ఞానబోసంగెడి సద్గురుండవు నీవు
వడి నేర్చుకొనెడి శిష్యుడను నేను
గీ॥ బహువిధంబుల మనకును బాంధవంబు
కలదు గావున రక్షింపవలయు నన్ను
అతిభయంకర మీ జీవయాత్ర ధరణి। విమల॥ 35

సీ॥ రామ రామా నాదు ప్రారబ్ధమేమిరా
పిలచిన బలుమారు పలుక వేమి
పంతమా నిర్లక్ష్యభావమా పాపుల
జోలి యదేల నంచును మహాత్మ
గర్వమా సంపదల్ కన్ను గప్పెనె, నన్ను
ప్రార్థించెపీడంచు బరమ పురుష
అప్రయోజకుడవె యదియు దెల్పుము వేగ
వేరుగా నెవరినే వేడుకొందు
గీ॥ నారు నెలలెల్ల సాములో నాటితేటి
మూల ముసలమ్మ బోరాటమునకు బిలచె
నీతడని నన్వ సాధింతువేల నన్ను ।విమల॥ 36

సీ॥ ధనవంతుడెంతైన దారిద్ర్య భయమున
దగులునే నిరుపేద వగుచు గాని
కృష్ణానదీ ప్రాంత క్షేత్రంబులకు నీరు
వలయునే శూన్య భూములకుగాని
పెద్ద దొంగల దండు భీమబలాఢ్యుండు
బెదరునే బక్కవాడదరుగాని
గాలివానకు ఘనత్మోధరంబులు నేల
వ్రాలునే వృక్షముల్ కూలుగాని
గీ॥ అతత తపస్సమాధిలో నలరు వాని
జన్మ దుఃఖములంటునే జడులగాని
భయము గొనువారి బోధించుట భావ్యమగును।విమల॥ 37

సీ॥ సప్తాహములు జేయు సత్సంగుతులు గల్గి
పౌరాణికుల పుణ్యపఠన గలిగి
అన్నదానమొనర్చు నభ్యాసమును గల్గి
శాస్త్రిచర్చలొనర్చు సరణి గలిగి
కోడి కూతకు మున్నె కొలని గ్రుంగుట గల్గి
సంధ్యవార్చెడి భేషజము గలిగి
శక్తిలేశ్వరుని నామసంకీర్తనము గల్గి
హరికథల్ వినుటయందాస గలిగి

గీ॥ ఒక్క వ్యభిచారముండిన నూడ్చుదొక్క ।
పుణ్యమంతయు, జిరకాలముగ వెలుంగు ।
పురమును దుపాను కడు సున్న పరచి నట్లు ।విమల॥ 38

సీ॥ కలనైన దల్పని కందర్పశాస్త్రంబు
సన్యాసులకు బోధ సలుపువారు
పురుషులువత్తురటె వెఱపొకింతయు లేక
నడిబజారున సభల్ నడుపువారు
మగడు జారుండైన దగదె నాకు నటంచు
పరపూరుషుల వెంట బడెడివారు
మందుమాకులు బెట్టి మగని తొత్తుని జేసి
స్వేచ్ఛావిహారముల్ చేయువారు

గీ॥ భక్తి లేనట్టి వ్రతముల బరగు వారు
విభునిపై నపవాదముల్ వేయు వారు ।
కటికి జారులు సర్వత్రగలరు నొకట ।విమల॥ 39

సీ॥ దేవాలయములో దేవ భజనలైన
చక్రిపొంగలికి హాజరగువారు
తిరనాల మూకలో జొరబడి నీతిని
చాటింపకే స్వేచ్ఛ పరగువారు
హరికథల్ జెప్పెడి హరిదాసుమెత్తకైన

గధలోన గోలకు గడగువారు
భాగవత పురాణపఠన జేసెడి చోట్ల
బ్రీతి నొందక వెక్కిరించువారు
గీ॥ వీరలను చూచి మెచ్చెడివారు కూడ
బుద్ధిహీనులు గాక సత్పురుషు లెట్లు
రావణాదినిశాటవిరామ రామ ।విమల॥ 40

సీ॥ కాసు నార్జింపంగ గల్గువారలు లేరు
ఉన్నది చెరుప బ్రసన్నులంత
బలముసంపాదింప నలరువారలు లేరు
ఉన్నది వృధసేయుచుందురంత
పండితులై సభామండనులును లేరు
వ్యర్థ వాదములాడ వత్తురంత
మంచిబోధనల నాలించు వారలు లేరు
బూతుల కధలకు బోదురంత
గీ॥ పరమ నిష్ప్రయోజకులు పెక్కురు గలారు
మంచివారలు వ్రేళ్ళతో నెంచ లేరు
కాలమాహాత్మ్యమనవలె శూలివంద్య।విమల॥ 41

సీ॥ ప్రతివానికిని తనప్రజ్ఞ గొప్పగ జేసి
పలుకువాని కొకింత విలువ లేదు
తనయింటి గుట్టును దాచకుండగ బైట
బెట్టువానికి సుంతవిలువ లేదు
తన పరాభవము నందలుకు సిగ్గును లేక
తెలుపువానికి పూచివిలువ లేదు
మాటిమాటికి ననుమానమొయుల పైన
గెలుగువానికి గోచివిలువ లేదు
గీ॥ తలపులందున చేతల పలుకులందు
వంచుకేసియు దుర్మార్గ వృత్తి లేక
వలయువానికి నిండైనవిలువకలదు।విమల॥ 42

సీ॥ ఎంతజారుండైన నేనుజారుడనంచు
జెప్పఁగా నెంతయుసిగ్గునొందు
నమిత చోరుండైన నాత్మవృత్తినిదెల్ప
పరువునష్టమటంచు బలుకకుండు
త్రాగుబోతైనను దారిబోవును గాని
పెదవిగదల్చఁడు పదుగురందు
ఏపాపువడినట్టి యింటియందోకాని
జూదరియాటలో జొరకయుండు
గీ॥ నిందరును జాటుమాటుగా నేడ్వనేల
వారివృత్తులదోసంబువలనిగాదె
కలుషహీనున కెందునే కలత లేదు।విమల॥ 43

సీ॥ ఇపుడొనర్చిన పాపకృత్యంబులకు యముఁ
డెపుడో దండించునంచెంచనేల
చోరవృత్తికి దానుజొరబడు నరునకు
గారాగృహ ప్రాప్తి కలుగకున్నె
వేశ్య కాంతనుజూచి పెదవిచొంగను కార్చు
వానిని రోగాలుబట్టకున్నె
మద్యంబు జూదంబు మఱగిన వానికి
ధన నష్టమును దరిద్రతయు లేదె
గీ॥ ఎపటి కప్పుడె చెంపవాయించు చుండు
జేయు దౌష్ట్యంబు వేఱుగా జెప్పనేల
దండధర దండనంబుండి యుండ కేమి।విమల॥ 44

సీ॥ అపకీర్తి పోవు నారామడ దాటియే
ఖ్యాతిమాత్రము తనగడపదాట
దగునుగా దుర్గంధ మరువదిమందికే
యొక్కసారిగ దూరు ముక్కులందు
బ్రసవ మొక్కొక్కండు పట్టిచూచినగాని
మేలువాసననెవ్వఁ మెచ్చలేడు

మానవుల్ దుష్టులేకాని మంచి[illegible]గాక
చెడుగు మెచ్చ రదేమిచిత్ర మరయ
గీ॥ అంకు తనమును మరియు జోరత్వ మొకటి
ధరణి [illegible] జరిగిన దాగిపోవు
విలువ [illegible] శించు [illegible] జరు|విమల॥ 45

సీ॥ ప[illegible]నా [illegible]ల్ బట్టు బుట్టిన నీ
కొక్కలోకం బేల లెక్కగాదు
[illegible] కలరు [illegible]డిసిరు
నా[illegible]
[illegible] బాలించుమనీకునకు
బరిపాలనము సేయ బరువుగాదు
[illegible] లేక నాదోషముల్
[illegible] సూక్ష్మంబు దెలియరాదు
గీ॥ ఇ[illegible] నను జరుగ నెట్టిన నేమి ఫలము
ఎ[illegible]గిను నేమియు నెఱుగనట్టి ల
[illegible]కు [illegible] దిక్కు [illegible]|విమల॥ 46

సీ॥ [illegible]జూచుచునాకుంగిన్నులపండువై
పొంద మానందంబు నొందగంటి
[illegible]లయంబున నిముసము విశ్రాంతి
మేన శ్రమం బెల్ల మానగంటి
నీగీతములు పాడి నిర్మల మనమున
దనివిదీఱగ సముదంబుగంటి
నీచింతలో మున్గి వాచామగోచర
భవబంధములఁజిక్కి బడలకుంటి
గీ॥ నీకుం బరులీడుగారంటి నీవెయంటి
గరుణఁజూడు మటంటి నీకె శరణటంటి
నన్ను గావుము నిన్నునమ్మియున్నవాడ|విమల॥ 47

సీ॥ కష్టకార్యంబుల దోంతురు రుచిజూపి
తాము భద్రంబుగా నుండలగుచుందు
కలవారలు కలిమిని నాచరించుట జేసి
పరిహాసితులు గానబడినచోట్ల
నలుగురిలో వచ్చినట్టి బాట్లనక్కీ
భాగ్యులుగారను బాలుగాదరు
వారియాకలి యల్ల పోనడచెదనా
కష్టసుఖంబుల గానరాదు
గీ॥ ఇట్టి [illegible] చి [illegible] రె [illegible] నన్ను
మోసపుచ్చెను నాకెంతో దోసమబ్బె
నాకునిక రాదు యింతు [illegible] గ నివేదనంబు॥ 48

సీ॥ ఆచారములుగాన నా [illegible]
[illegible] తలు దానలాభంబు [illegible]
పరుల [illegible] పట్టి [illegible] గతముల
బాడబారిడి కీర్తనుండవయు
గపట భక్తిజూపి కాలంబు [illegible] డిపెన
బయ కొను గుట్టుంత భద్రమైన
దానకర్మ విషయముల జూచిచ్చించిన
బహుపాట్లు గుక్కలెన్నిటను [illegible]
గీ॥ పరితపులకు బహ్యగీతముల్ భక్తివినయ
ములకు సర్ధ బెరింగి తత్ఫలితములను
గోరి నెఱపిన గలుప్ర జేకులుటనిజమునిశ్చిమల॥ 49

సీ॥ ఒక్కపూటయునేని చిక్కిపోయినపొట్ట
పూచ్చు కొనగలేక నేప్పవారు
గోచియునంటిలేని గోనుపట్టాగప్పి
కొనిమానమును నిల్పుకొనెడివారు
రోగారుతైయుండి పోంగాల మెపుడంచు
విలపించి కంట నీర్వొడచువారు

వసియించ గుడిసెల వసతికూడను లేక
చెట్లనీడలయందు జేరువారు
గీ॥ దొంగిలింపగ తమవెంట ముంగలములు
గూడలేనట్టి కష్టులీ క్షోణిగలరు
వారిబోషింపధనికుల వలనిగాదె।విమల॥ 50

సీ॥ తల్లిదండ్రులు మీరు ధర్మమీయరె బాబు
లనికడు దీనత నడుగువారు
పదిమందిలోపల భగవంతుడున్నాడు
పోషింపుడను మృదుభావవారు
పేరునుజెప్పుదు మూరూరకాసును
దయచేయుడని వెంటదగులువారు
పిల్లలు మీరును జల్లగానుందురు
చేలమిమ్మనుచు యాచించువారు
గీ॥ కనబడినవారికెల్ల వందనమొనర్చి
కొంచెమే యిమ్మటంచు బీడించువారు
దిక్కుమాలినపక్షులై తిరుగుచుంద్రు।విమల॥ 51

సీ॥ ఒక్కతోకనుబట్టి గోదావరీదగా
మేముచాలుదుమంచు మిణుకువారు
వేదాల కర్థంబు విఱచిచెప్పెదమంచు
గొప్పశాల్వాలు మీదగప్పువారు
దయ్యాల భూతాల దఱుముటయందుమా
ప్రజ్ఞ చూడుమటంచు పలుకువారు
అన్నసత్రంబుల యజ్ఞాదికర్మల
జేయు నెపమున యాచించువారు
గీ॥ పొట్టకూటికి జనులనుమోసపుచ్చి
కపటనాటకమాడగా గలుగువార
లెందరెందరో కలరుగాపృథ్విలోన।విమల॥ 52

సీ॥ రాజ్యంబునాయది రాజసమున్మత్త
పీఠవాసన వైరి జోగిచేయు
ప్రజ్ఞనాయది పెద్దపండితుండ నటంచు
పలుకువానికి శృంగభంగమగును
అధికారినేనని యధికగర్వంబూను
వాడుశీఘ్రమె పదభ్రష్టుడగును
నేనుబల్లిదుడంచు నిక్కినీల్గువాడు
పదిమందిలో బరాభవము నొందు
గీ॥ తలవనితలంపుగా నిన్ని ధాత్రిలోన
జరుగుచుండును జనులకు సర్వమునకు
కారణమునీవ తలకిందుగానొనర్ప।విమల॥ 53

సీ॥ ప్రహ్లాదు రక్షింప బరుహేమకశిపుని
చీల్చి క్రూరుని నేల వ్రాల్చినావు
వేదముల్ రక్షించువేళ సోమక దైత్యు
నామావశిష్టుగా నలిపినావు
సీతమ్మరక్షింప దైతేయనాథుల
నొక్కరొక్కర బట్టినొక్కినావు
ఆర్తి నొందిన సామజాధిపు రక్షింప
మొసలిని చావగా మొత్తినావు
గీ॥ దుష్టశిక్షణ జేయగాదొడరకున్న
నిత్యభక్తులకిల నిల్వనీడలేదు
చెడుగుపోయిన వెన్క మంచియగు నెల్ల।విమల॥ 54

సీ॥ అంగంబొకండు పుండైనఖండింపక
రక్షించునే శరీరమును వెజ్జు
ఆనందమిచ్చు నేయచ్చటచ్చట ముండ్ల
కంపలీయక తోటకాపరికిని
అగ్ని నొందినగృహం బార్పకయున్నచో
కడకు మిగిలిన గేహములకు చేటు

మురుగెర్తిన్న షధార్థముల షుంచిన్నానిలో
వైచిన నఖిలంబుపాడుగాదె
గీ॥ దుష్టమైనట్టి దానినిదున్త్రించకున్న
మంచివారలజోలికి మాటికేగు
సతతవైకుంఠవాస విశ్వప్రకాశ।విమల॥ 55

సీ॥ వైనతేయునిజూచి వందనంబొనరింతు
గృష్ణునివాహనంబీతడనుచు
గోవ్రాతమునుజూచి గోపాలకృష్ణుండు
పాలించెమున్నంచు బ్రస్తుతింతు
బర్వతంబునుగని బాలకృష్ణుండుకేం
గేలనెత్తెనటంచు గిర్తిసేతు
నాగుబాముసుజూచి సాగిలబడుచుందు
మాకృష్ణునకుమంచిమంచమనుచు
గీ॥ వారి స్తోత్రంబుసేతునీ వాసమనుచు
నన్నియును నాకువందనీయములు జగతి
నఖిలమందున నీశ నీవలరు కతన।విమల॥ 56

సీ॥ వ్రాయగా వ్రాయగా పద్యముల్ కవియౌను
చెక్కగా చెక్కగా శిల్పియగును
అభ్యాసవశమున నస్త్రశస్త్రాదుల
సవ్యసాచికి మించుశక్తి కలుగు
కూనురాగంబుల బూనికతో దీయ
నద్భుత గాయకుండగు ధరిత్రి
చదువంగ చదువంగ శాస్త్రపండితుడగు
సాధకంబున కత్తిసామువచ్చు
గీ॥ నన్నిసాధ్యములివి యుదాహరణములుగ
గొనుచు నిన్మది భక్తితో గొలుచునెడల
నీప్రమాత్రము దర్శనమీయ వొక్కొ।విమల॥ 57

సీ॥ గోవింద గోవింద గోవింద గోవింద

రామ రామా రామ రామ రామ

కేశవ కేశవ కేశవ కేశవ

కృష్ణ కృష్ణా కృష్ణ కృష్ణ కృష్ణ

గోపాల గోపాల గోపాల గోపాల

హరి హరి హరి హరి హరి హరి హరి

మాధవ మాధవ మాధవ మాధవ

నరసింహా నరసింహా నారసింహా

గీ॥ అచ్యుత జనార్దన ఉపేంద్ర అంబుజాక్ష
మోక్షదాయక సర్వేశ మురహరి యని
చిత్త శాంతికి స్మరణను జేసికొందు।విమల॥ 58

సీ॥ వేపకొమ్మకు మావిపిందెలు పుట్టునే
పులిపిల్ల పిల్లికి పుట్టగలదె
సూకరం బెందు గస్తురినీయ జాలునే
బొమ్మ ప్రాణముకల్గి పోవగలదె
ఆకసంబున బువ్వమమర వీలున్నదే
లోకంబు మాయగా మూకున్న
వేశ్యాగృహంబున వేదాంతమబ్బునే
యనృతవాదియు సాక్షికర్తుడగునె
గీ॥ విధవ యెదురైన శుభములు వెలయగలవె
తెలుపుకాకులుగలవె ధాత్రీతలమున
హితముచెప్పిన దుర్మతి కెక్కగలదె।విమల॥ 59

సీ॥ పగఱకు వెన్నిచ్చి పరువుపెట్టినవాడు
పరకామినులవెంట బడెడువాడు
శరణన్న రక్షింపజాల కుండినవాడు
నడిగిన బిచ్చమీనట్టివాడు
పరులదప్పుల బట్ట పలుశ్రమల్ పడువాడు
మంచిమాటల గోపగించువాడు

తననీడ గనుగొని తడబడ పడువాడు
శుష్కప్రియంబుల జొచ్చువాడు
గీ॥ నాడుదాని చేతులలోన నాడువాడు
సతికి పూర్ణమా స్వేచ్ఛ నొసంగువాడు
నెందు గొఱగాని బడుగులీ పృథ్విలోన।విమల॥ 60
॥సీ కూడదు గర్వంబు కోటీశ్వరునకైన
శాంతంబు వలయును క్షత్రియునకు
కోపంబు కూడదు తాపసునకునైన
ప్రజ్ఞపలుకరాదు బల్లిదునకు
మానంబు లజ్జయు మానగారాదు స్త్రీ
లోకసుందరికైన లోకమందు
వేదాంతికేని కువాదంబు కూడదు
పక్షపాతమువద్దు పార్థివునకు
గీ॥ తెలసికొన్నట్టివారి సత్కృతమునెందు
మెరుగు పెట్టిన బంగారు మేల్మిచాయ
శక్తికిన్ దగు జ్ఞానసంయుక్తులగుట।విమల॥ 61
సీ॥ పుచ్చిన వంకాయ పచ్చడికినిగాదు
వెన్నొందు చెఱకు తీపికినిగాదు
ముదిరిన సొరకాయి మొదలె కూరకురాదు
పండిన పొట్ల యేపనికిరాదు
వాడిన కుసుమంబు వనిత ధమ్మిలంబు
నందు గూర్చుటకు బ్రియంబుగాదు
మాగిపోయిన పండు మంచి రుచికిరాదు
జ్ఞాన మెచ్చైన జగతికికాదు
గీ॥ మిగిలిపోయిన మంచికి మగిడిరావు
ఒకటిమాత్రము రానేర్చు నుర్విలోన
పాపియేనియు భక్తిచే పావనుడగు।విమల॥ 62

సీ॥ పుట్టెడు దూదిలో నెట్టులో నొక నిప్పు
రవ్వ వ్రాలిన భస్మరాశి కాదె
క్షీర భాండములోన జేర్చినచో దోస
విత్తు పాలన్నియు వృథలుగావె
నూరు నోములకొక్కమారు అంటైనచో
ఫలమెల్ల గడియలో పాడుగాదె
పథ్యంబుతినువా డపథ్యం బొనర్చిన
రోగంబు మొదటికి లాగుగాదె
గీ॥ సజ్జనుండైన దుష్టవాసనల జేసి
చెడును, మంచిని గడియలో చెఱచు చెడుగు
చెడుగుమాత్రము మంచియొన్నడును గాదు|విమల॥ 63

సీ॥ నారికేళ ఫలంబు భూరుహంబునకుపై
నందక యాకసమంటి యుండు
విషజాతులకునెల్ల వెలలేని యౌషధం
బహితతతి ఫణముల నలరుచుండు
మంచి గంధపుచెక్క మనకు కావలెనన్న
జుట్టును సర్పముల్ చుట్టియుండు
మొగలి రేకులుదెచ్చి మోదమందెదమన్న
మూలగా దట్టమౌ పొదలనుండు
గీ॥ నన్ని దృగ్గోచరంబులే యైన గొనుట
కష్టమయినట్లు సర్వత్ర గలిగియు దు
వతుల భక్తినిగాని సిన్నందరాదు|విమల॥ 64

సీ॥ భూదాన గోదాన పుణ్యకార్యములను
విప్రార్చనలు జేయ వెలయు యశము
వేద శాస్త్రార్థులౌ విద్యార్థులకువార
ముల నిచ్చి పోషింప గలుగుఖ్యాతి
సత్రముల్ గట్టించి సత్కార్యముల జేయ
బిలువకే వచ్చుగా యులఘుకీర్తి

నోరుతిరుగనట్టి పేరులు బిరుదముల్
గలిగిన దానిచే ఖ్యాతి రాదు
గీ॥ వేఱుకార్యము లొనరింప సారమగునె
యవని లోభియై దాచిన నద్దిదొంగ
తస్కరించును సుతుడేని తగులబెట్టు ।విమల॥ 65
సీ॥ హరికథల్ వినుటలో నానందమున్నది
భజనలు జేసిన ఫలముగలదు
యజ్ఞ యాగాదులందబ్బు సత్పుణ్యంబు
సప్తాహములను మోక్షంబుగలదు
రాముని వేషధారణ మవనికముందు
కన్నులారగ జూడగలుగు ముక్తి
వ్రతములయు నుపవాసంబులందున
ఘనమైన కైవల్య కాంక్షదీఱు
గీ॥ పూజజేసిన కాంక్షలు పూర్తియగును
నిత్యసంస్మరణమున సన్నిధిలభించు
నఖిలమును నీసుగోష్టియే యగుటజేసి।విమల॥ 66
సీ॥ తులసీదళంబుతో దూగజాలక జేసె
నెవరిభక్తిభరంబు కృష్ణమూర్తి
యముడుగొంపోయిన ప్రాణంబులను దెచ్చి
యెవరిపాతివ్రత్య మిచ్చెపతికి
దైత్యునిశపియింప దానుజాలియు నోర్వ
నెవరిసాక్షిత్వంబు ధవుని జేర్చె
భానోదయంన బుపతికెగ్గగుటనేర్చి
యెవనిమాహాత్మ్యంబుఋషినునిగప్పె
గీ॥ ధీరలైనపతివ్రతాతిలకములకు
బుట్టినిల్లయ్యె భారతభూమిమున్ను
రత్నమబ్బినచోటనేరాయిదొఱకె।విమల॥ 67

సీ॥ విద్వాంసులను గౌరవించి పెద్దలయందు
భక్తిశ్రద్ధలుగల్గి బలముగలిగి
గూఢచారులచేత కూళల వృత్తాంత
ములనేర్చి దుష్టుల కలుపుదీసి
సంగ్రామముల కేగు సమయంబులకుముందు
గృహదేవతాపూజ లెలమి చేసి
మారువేసములూని పౌరులుతముగూర్చి
యేమిచెప్పెడివారో యెఱుగుచుండి
గీ॥ జనుల క్షేమమె మది ననుక్షణముగోరి
ధర్మమార్గంబుదప్పక ధరణినేలు
వారె రాజులు జయమును వారికగును।విమల॥ 68

సీ॥ కలిగినదానికే కరము సంతోషంబు
వహియింపఁగావలె బ్రాహ్మణుండు
ఎంతగల్గినగాని సంతృప్తి నొందక
కాంక్షింపవలెహెచ్చు క్షత్రియుండు
మోకాలిపై త్రాసుమోపక ధనముగ
ణింప గావలెను వణిగ్వరుండు
పొలములపండించి ఇలనగ్రజాతుల
జోహారులనవలె శూద్రజాతి
గీ॥ ధర్మమప్పుడె నాల్గుపాదముల నడచు
నొకరుతప్పిన నిందుగాలొకటిపోవు
గడకు గలిధర్మమున నొక్కకాలు నిలచె।విమల॥ 69

సీ॥ ధనము సంపాదించు మనసొకింతయు లేదు
ప్రఖ్యాతికై పాటుపడగబోను
ముందేమొ ప్రతిఫలమొందు గొంతెమకోర్కె
నున్నదానిని యూడ్చిసున్న గాను
పదవులనాసంప వెదకిచూచినగాన

ఇచ్చు వాడును గూడ నెందులేదు
తేలుకుట్టిన దొంగవోలె మాటికినధికారి
తన్నినమాత్ర మూరకొనను

గీ॥ పూరుషుం డెందు బౌరుషపూరితుడుగ
నుండవలెగాని దాసుడైయుండతగున
నీకుమాత్రము దాసుడై నెగడవలయు।విమల॥ 70

సీ॥ కాలానుకాలంబుగా వర్షములు లేవు
సస్యసమృద్ధియు చాలతఱుగు
ఏలువాడొకజాతి పాలితులొకజాతి
ఇరువురకును చెల్మియింత లేదు
బలహీనతయు కలదలపని వ్యాధులు
నల్పాయువును బ్రజలందు హెచ్చె
నన్యాయమభివృద్ధియయ్యె ధర్మం బెందొ
అడుగంటి కానరాదయ్యె జగతి

గీ॥ చెప్పువాడును వినిదానిచేయువాడు
కానరారెందు స్వేచ్ఛయే కావలెనని
బుద్ధులకుతగిన కాలగతివచ్చె।విమల॥ 71

సీ॥ తల్లిదండ్రులు ధనమునిచ్చెదరంచు
నిల్లాలు సౌఖ్యంబునిచ్చుననుచు
తనయులు ముద్దాడతన్నుజేరెదరంచు
సేవకుల్ దనయాజ్ఞ సేతురనుచు
రమ్యహర్మ్యంబుల రమణీయకాంతులు
తులలేని తనఖ్యాతి దెలుపుననుచు
పరులపై తనప్రజ్ఞపర్వ జేసెదనంచు
నందుకే యధికారమవనియనుచు

గీ॥ పుట్టెడాసలు మదితలపెట్టుచుండు
మృత్యుముఖమునబడున్నాడు. సత్యముగను
గలదురాశలు నీటిలోగలసిపోవు।విమల॥ 72

సీ॥ నరుప్రాణంబులో నడచునపుడు గోచి
[illegible] గనసి హుంకరించు
ఆత్మజాడొక్కండు వ్యాధిబాధితుడైన
[illegible]చేతను వెక్కి వెక్కి యేడ్చు
చోరులు తనయూరు[illegible]నున్న
[illegible]నిద్రలేక
తనయనంతరమున తనయులాస్తి నిబొంద
విల్ వ్రాసి పెట్టెలో యుంచు
గీ॥ స్వాభిమానమిదెంత ఆప్తత్వమెంత
భద్రమది యెంత జాగ్రత పట్ల నెంత
కార్యభరమున నీచింతగలుగ దింత। విమల॥ 73

సీ॥ యమకింకరులు ప్రాణమపహరించిన వెన్క
గొడ్డంటనటికిన గోపపడదు
ఆత్మజుల్ సనిపోయిరని చెవినూదిన
కన్నీరువిడువండు ఖిన్నుడగుచు
కొంపనుదొంగలు కొల్లగొట్టిరటంచు
జెప్పిన సుంత యోచింపబోదు
మాయవ్యాజ్యమునందు దాయాదులే గెల్చి
కొడుకుల గోరిగిరన్ గొడవలేదు
గీ॥ మూగనోమునుబట్టిన ముగ్ధవోలె
కదలకుండును బిలచిన మెదలకుండు
ఎందుబోయెనో ఆతురమెల్లనకట। విమల॥ 74

సీ॥ ప్రాణంబులను నీదుస్వాధీనమొనరింప
కలిమి లేములకెంటి కలత లేదు
దేహమెప్పుడు నీయధీనంబుగావింప
సుఖ దుఃఖములకింత చొరవలేదు
స్వశరీరమును నీకువశమొనరిచ్చిపట్ల
కీర్త్యపకీర్తుల కీడులేదు

ఈమేను నీసొమ్ముగా నెంచుచున్న
స్వాంతమానడి భేదసరణి లేదు
గీ॥ అన్నియెడఁగను చివరకునదియే మొదల
నభ్యసించిన నీదయలబ్బగలదు
వేరువృత్తుల చిత్తంబు జేరకుంట।విమల। 75

సీ॥ ధరణిలో దుఃఖమ్ము దలగుమంచును జెప్ప
భావ్యంబుగాని సంపదలవిడచి
కలసౌఖ్యములఁబాసి జలజాక్షుసేవింప
జెప్పగాలేక జెల్లదనిన
నొకడు సంపదలబ్బి యుప్పొంగుచుండ వే
ఱొక్కడు చింతతో పొక్కుచుండు
సుఖయేని దుఃఖయే చొచ్చియుందురు వేఱు
గోష్టిలో హరినామ గోష్టిలేక
గీ॥ నిరువురకు నిన్ను జేరగా దెరవులేదు
రెండు వృత్తుల విడచి నీవృత్తి జొచ్చు
బుద్ధికే గదమోక్ష సంసిద్ధియగును।విమల। 76

సీ॥ పరమపావనమైన వైకుంఠమారయ
నిష్కామమతులకు నెలవుగాని
కామికిఁ గాదుతా గామించునదిహరి
దయమాత్రమొందేది దలపరాద
ప్రయాసలును లేక నీయందు తలపున్న
వనధరంబుల తెఱబాసినట్టి
ఆకసంబున గమలాప్తుండు నిండారు
స్వీయదీప్తి నిబ్రివేశించురీతి
గీ॥ హరియుదోచును మానసం బందునదియె
ముక్తి మార్గమను ముముక్షు బోధనలను
విందు సద్భక్తి వీనుల విందుగాక।విమల॥ 77

సీ॥ మనసు ప్రధానంబు మంచిచెడ్డలకును
మహిలోన బుట్టెండు మానవులకు
ఆరు శత్రువులును నావరించును మేఘమాల
నభము గప్పు లీలసతము
వనధ రాచ్ఛాదనంబును బాసిననభంబు
పగిది చిత్తము రిపువర్గమునకు
జోటీయకున్నబో శుభ్రమై వెలుగును
హరిజూచు భాగ్యంబు నపుడెకలుగు
గీ॥ కామియై క్రోధుడై మహాగర్వియైన
మోహి తాత్మండు లోభియై మూఢుడైన
గాన డన్నిచోట్లను నీవుగలిగియున్న।విమల॥ 78
సీ॥ మోక్షమనగ సర్వమున కల్గు రాముండు
కన్నుల మాత్రము గానరాడు
పంచేంద్రియంబుల। బంధించుటను సంజ
నంబునవాని గానంగ నగుచు
హరిదయ గల్గిన నఖిలంబు గలుగును
నఖిలంబు హరిమయ మగుటజేసి
భవదుఃఖములు వాని భాధింపగా లేవు
నానంద మగ్నుడై అలరుచుండు
గీ॥ పరమ నిశ్చలమతి యైన భక్తుడెందు
తేజమెసగంగనిత్యవరిష్ణుడగుచు
తుదకు పరమాత్మ లీనమై తొలగు తనువు 79
సీ॥ పంచ భూతములను బ్రభవించు దేహంబు
పంచభూతములందు వఱలుదీవు
నేనెనన్బ్రెడి దాని నెవరుచూచెద రంచు
తలప నేమిటికి భూతములు లేవె
ప్రతిదినంబు విడక వర్తించు సూర్యుండు
చంద్రుడు పనులకు సాక్షులరయ

చెప్పనేలుకొ వారి జేసినపిమ్మట
కపటివై తెల్పుమా కర్మసాక్షి
గీ॥ వారి పేరిని చేరొక్కనవలయునేల
సర్వమున్ జూచు సివెగా సర్వసాక్షి
అనఘ సీతారామ స్వామిసన్నిధి నెవడగోపురి విమల 80

సీ॥ ఇలలోన కోపివై యేమి చేయగనేర్చు
చాటుమాటుగ నాల్గుసారులుతిట్టు
కొలది బల్లిసుడైన గుద్దును ముమ్మారు
నంతటచల్లారునాగ్రహంబు
చీటికి మాటికి చికాకు నొందిన
[illegible] గ్రహంబు పృథివిలోన
అన్నింట నాగ్రహంబొదవ నాకేమో
ఫలితంబులే నగుసుకోవ
గీ॥ [illegible] చెసి మహిమాత్మ్యగాను
పలుకు మృదువైన కనకంబు పలుకగలుగు
స్వేచ్ఛమేదియు మనస్సుగా సలుప నేర్చు।విమల॥ 81

సీ॥ దురితముల్ గావించు దోషంబు చాలక
పలువిధంబుల తిప్పలబయులు పడక
గోప్యంబు జేయగా గోరి యబద్ధంబు
లాడ నొకటికి రెండగునుగావె
దానిచేఫలమైన దక్కనాయని యన్న
దాగునే యెందన్నృతంబు జగతి
తనపాట్లు నిష్ప్రయోజనముగాట యేకాక
పరిజనలో పరిహాస పాత్రుడగుచు
గీ॥ పండును యదృష్ట మొకటియు రెండుసార్లు
బిదపనేగాని సేయుదు పదుగురందు
అనృత మాడని వారిపే యువని బ్రతుకు।విమల॥ 8–

సీ॥ అగ్నికణంబున్న నందున సమిధలు జేర్చి
మహాజ్వాల చేయవచ్చు
హృదయంబునన్ భక్తి యొ యున్న యెడల దాని
గ్రంథముల్ చదివియు కథలు వినియు
సత్క్రియల్ జేసి సత్సాంగత్య మొనరించి
వృద్ధిపొందగా వీలుగలదు
మొదలు భక్తియె మది పుట్టకుండెడి వాని
కేమి చెప్పిన దలకెక్కగలదు
గీ॥ వహ్నికణమున సమిధల జ్వాలయగును
గాని తడిబొగ్గు చేసు [illegible]
దరనె [illegible] ॥ 83

సీ॥ ఇనుప దైవంబన్న నికిరించినేగాక
దరిజేరి సుఖముగా తిరిగిరాడు
అగ్నిదేవుని జూచి యాదరింపకుగాని
వేలుపెట్టమటన్న కాలుచుండు
జలము దైవంబన్న సత్యమొప్పకుగాని
యా[illegible]మున్న నదరిపోవు
నగము సిహాపని నమ్మజాలంగాని
తలమోదుకొనిన బ్రద్దలగుననుచు
గీ॥ అన్నియును నీవయనినమ్మ నట్టివాని
కిలనసాధ్యము సాధ్యము లివియటంచు
భేదముండునె నమ్మక వెట్టియగును!విమల॥ 84

సీ॥ సర్వజీవులయందు సర్వాత్మకుండవై
నీవుగల్గుదు వదినిశ్చయంబు
పాథోధినుందువు పర్వతంబులనుందు
వగ్నినుందువు సూర్యనందుగలవు
మానవునందు సమాన తేజముతోడ
వెలుగు చుందువు నీదు వెలుగు గన్న

వానికి సాధ్యంబు వటులదీభువిలోన
సర్వమునిజశక్తి సమములగుట
గీ॥ చేయనేమి తలంచిన చేతకాగ
అట్టి మహాసయులుండగా వట్టి జపుల
సుఖ్యతల మేని పాపంబు పేర్చుకొనుట। విమల॥ 85

సీ॥ తడిస్పైన బాధ తనయుడా
ప్రహ్లాదుడో పాముకొరిగ నెఱుగుమిపుడు
అంబరీషుడు నీరమాచమానము జేసె
నా ... స్తుంగా లగకొనుము
సృష్టికి బలిసి ... చిత్రంబుగా
... కి ... సు ...
మాయగస్వ విధ్యాదిని బాటవేల
నొకె నేల గన జక్కనాడు
గీ॥ కీలెరింగను సులభ ... క్రియలున
ముక్కు జేర్చియు పుష్పంబు మరా ...
లేని మ ... వాసి లేదె ఈ తనుము। విమల। 86

సీ॥ పంచాస్త్ర సిద్ధి బాణాగ్ని విద్య
కారా సునకముగ ...
పుట్టినదాదిగా పొట్టనింపెడికోర్కె
బుద్ధిలేని వరాహమునకు లేద
కూర్కులో శక్తిమదీర్పుకొనుకాంక్ష
బవలెల నిమిషము పక్షివారముకు లేదె
శక్తి వంచన లేక సంపాదనము జేసి
మహిం గూడబెట్ట చీమకును లేదొ
గీ॥ జ్ఞానహీనములైనట్టి జంతుకోటి
వోలె మానవుడుండగ బోలునయ్య
నిన్ను గనుగొనుపనివాని కున్నదయ్య। విమల॥ 87

సీ॥ సూనుండు పోయిన సుదతి చచ్చిననున
సత్యమాడడు హరిశ్చంద్రవిభుడు
శరణంబు గోరుపావురము రక్షింపంగ
నొడమాంసమిచ్చె సద్బుధుడు శిబియు
నభ్యాగతిశపించియార్తినొందిన మేని
కండ దానంబరీ షుండెయియ్యె
సహజకుండల కవచములనే యిచ్చెను
కపట యాచకునకు గర్ణదాత

గీ॥ అట్టిధీరుల పాలించునవసరముల
బ్రజల సౌఖ్యములెన్నగా వశముగలదె
కానికాలము జనులకు కలిని గలిగె।విమల॥ 88

సీ॥ పలుమారు హరిభక్తి పరుల చెల్మినిజేయ
సలిపిన పాపముల్ సమసిపోవు
మాటిమాటికి హరిస్మరణ జేసినయట్ల
భక్తిజన్మించును భావమందు
నిప్పురవ్వనుబోలె నెమ్మదిరగులుచు
జ్ఞానంబుకల్గించు మానవునకు
జ్ఞానంబువృద్ధియై కడపట వైరాగ్య
మునుపుట్టజేయు తత్పురుషునందు

గీ॥ అతులవైరాగ్యమహిమ చేనాత్మమయుని
గన్నులారగ గనుగొను కాంక్షదీఱు
వసుధజన్మించినందుకు ఫలమునదియె।విమల॥ 89

సీ॥ నిన్ను జూచుకొనని కన్నులు కన్నులే
నెమలిపింఛమున నేత్రములుగాని
నినుపూజసేయని చెనటిహస్తంబులే
దేహానావకు తోలుతెడ్లుగాని
నినుపల్కగా లేనినిడుపునాలుక నాల్క

లావైనతాటిదూలంబుగాని
నిన్ను చింతింపని నెమ్మనంబుమనంబె
పసికిమాలిన పెద్దబాడగాని
గీ॥ [illegible]
[illegible]
ఇట్టి కిట్టాత్మ జన్మంబు వ్యర్థయె కాని॥ విమల॥ 90

సీ॥ అంబుజోదరుడీవు అంబుజోద్భవుడైన
బ్రహ్మనీకొమరుండు బ్రస్తుతింప
నంబుజాలయమైన నాదిలక్ష్మిదేవి
నీకుపడకదోడు నిత్యమరయ
నంబుజాప్తుండును నంబుజారియునీకు
నిఖిలజగముచూడ నేత్రములగు
నంబుజాక్షుండవు నంబుజపాదుండ
వంబుజమునను మహాత్మ్యమేమి
గీ॥ నీకు పద్మము ప్రియమైన జేకొనంగ
నీ వెరీరణని మనుచున్న నీరజంబు
కలదుభక్తాంబుజంబు వేకరుణగనుము॥విమల॥ 91

సీ॥ పద్యంబులందున పసలేదనగ వచ్చు
భక్తియే లేదని పలుక నగునె
దురదృష్టవశమున చెఱకు చప్పగ నున్న
తీపియే లేదని తెల్పనగునె
అంచితంబునుజెప్పి యాచరింపక యున్న
ధర్మమే లేదన దగునె భువిని
చెప్పువారలలోన దప్పులుండిననేమి
గుణమున్నను గ్రహింప గూడుగాని
గీ॥ దూరముగాహింప దెలియును సారమెల్ల
[illegible]చికి మాత్రము చేయుటం రోతగాని

అద్భుతంబగు గుణమిచ్చు వ్యాధులందు। విమల॥ 92

సీ॥ భజనలకురానట్టి పరమ ఘూాతుకులా
పురుషులకును భక్తి కరుణ నిమ్ము
దేశమంతయు శాంతికి నాశంబుగావించు
వ్యాధుల హరియించి యభయమిమ్ము
ఒకపూట కేనియు నుర్విలో గతిలేక
యల్లాడు పేదల కన్నమిమ్ము
పౌరుషహీనులై పరులిచ్చు ముష్టికి
చేసాచు వారికి క్షేమ మిమ్ము

గీ॥ తండ్రి! శరణన్న భక్తసంతతుల నెపుడు
అతులయాశ్వర్య వైభవోన్నతుల జేసి
ప్రేమ గాపాడు మినకులసోమ! రామ! ।విమల॥ 93

సీ॥ తల్లిదండ్రులయందు పిల్లవాండ్రనుభక్తి
యుక్తులై మెలగుచు నుందు్రగాక
క్షేమమీయగలేని చెనటిచదువుమాని
ఇహపరసౌఖ్యములీయగలిగి
అరయువారలులేక అడుగంటిపోయిన
వేదశాస్త్రముల బ్రవీణులగుచు
నఖిలరోగములకు నాదిమూలముకాన
నాచారములబాసి జ్ఞానులగుచు

గీ॥ పెద్దలందున భక్తియు వినయమబ్బి
దేశహితకారులై కీర్తి తేజరిల్లి
నీకుదాసులైయుందురుగాక సతము।విమల॥ 94

సీ॥ కోకలురాలిన కువలయలోచన
మొలవినిబో్రచెనే పుణ్యమూర్తి
సంసారమునుసాకజాలకుండిన విప్రు
నకు శ్రీలనిచ్చెనే ప్రకటకీర్తి

అక్రూరభక్తుని యాత్మీయసఖునిగా
సలిపెనే త్రైలోక్యచక్రవర్తి
దుష్టదైత్యుని కంసుదోర్బలమడగించె
తృటిలోననే యరాతిసమవర్తి

గీ॥ మహిత కృష్ణాద్యనేక నామములుగలిగి
వెలయుధీరుని నిన్ను నేగొలుతు నెపుడు
నతసురేశ్వర భూప మన్మధసురూప।విమల॥ 95

సీ॥ అవని విద్యావంతుడగుటకు ఫలమేమి
నిన్నుకీర్తించుట నేర్వవలయు
ధనవంతుడయినచో దానికి ఫలమేమి
నినుబ్రీతిసేయుట నేర్వవలయు
నిత్యసంతోషియై నెగడినఫలమేమి
నినుగొల్చిమోదంబు నేర్వవలయు
లోకంబుమెప్పించుగాకైన ఫలమేమి
నిన్నుమెప్పించుట నేర్వవలయు

గీ॥ ఎల్లవిషయంబులకు మూలమీవుగాన
సంతతంబును నీగోష్ఠిసలుపవలయు
నితరగోష్ఠులునరునకు వృధలు వృధలు।విమల॥ 96

సీ॥ అఖిలలోకాధారుడైన శ్రీరాముండు
నాకురక్షకుండు శ్రీకరముగ
శ్రీకరుండైనయా క్షీరసాగరశాయి
నన్నేలుప్రభువందు సన్నుతముగ
సన్నుతాంగుండైన జలరుహనేత్రుండు
నానోముఫలమందు జ్ఞానమెరిగి
జ్ఞానదర్శనుండైన మానిందప్రవంద్యుండు
నాసర్వమనియని భాసురముగ

గీ॥ భాసురంబైన తన్నామభవ్యదీప్తి

ఆద్భుతంబగు గుణమిచ్చు వ్యాధులందు। విమల॥ 92

సీ॥ భజనలకురానట్టి పరమ ఘోరాత్ములౌ
పురుషులకును భక్తి కరుణ నిమ్ము
దేశమంతయు శాంతికి నాశంబుగావించు
వ్యాధుల హరియించి యభయమిమ్ము
ఒకపూటకేనియు నుర్విలో గతిలేక
యల్లాడు పేదల కన్నమిమ్ము
పౌరుషహీనులై పరులిచ్చు ముష్టికి
చేసాచు వారికి క్షేమ మిమ్ము
గీ॥ తండ్రి! శరణన్న భక్తసంతతుల నెపుడు
అతులయైశ్వర్య వైభవోన్నతుల జేసి
ప్రేమ గాపాడు మినకులసోమ! రామ! ।విమల॥ 93

సీ॥ తల్లిదండ్రులయందు పిల్లవాండ్రును భక్తి
యుక్తులై మెలగుచు నుందురు గాక
క్షేమమీయగలేని చెనటిచదువుమాని
ఇహపరసౌఖ్యములీయగలిగి
అరయువారలులేక అడుగంటిపోయిన
వేదశాస్త్రముల బ్రవీణులగుచు
నఖిలరోగములకు నాదిమూలముకాన
నాచారముల బాసి జ్ఞానులగుచు
గీ॥ పెద్దలందున భక్తియు వినయమబ్బి
దేశహితకారులై కీర్తి తేజరిల్లి
నీకుదాసులైయుందురుగాక సతము।విమల॥ 94

సీ॥ కోకలురాలిన కువలయులోచన
మొలవినిబ్రోచెనే పుణ్యమూర్తి
సంసారమునుసాకజాలకుండిన విప్రు
నకు శ్రీలనిచ్చెనే ప్రకటకీర్తి

అక్రూరభక్తుని యాత్మీయసఖునిగా
సలిపెనే త్రైలోక్యచక్రవర్తి
దుష్టదైత్యుని కంసుదోర్బలమడగించె
త్రుటిలోననే యరాతిసమవర్తి
గీ॥ మహిత కృష్ణాద్యనేక నామములుగలిగి
వెలయుధీరుని నిన్నునేగొలుతునెపుడు
నతసురేశ్వర భూప మన్మథసురూప।విమల॥ 95

సీ॥ అవని విద్యావంతుడగుటకు ఫలమేమి
నిన్నుకీర్తించుట నేర్వవలయు
ధనవంతుడైయునచో దానికిఫలమేమి
నినుబ్రీతిసేయుట నేర్వవలయు
నిత్యసంతోషియై నెగడినఫలమేమి
నినుగొల్చిమోదంబు నేర్వవలయు
లోకంబుమెప్పించుగాకైన ఫలమేమి
నిన్నుమెప్పించుట నేర్వవలయు
గీ॥ ఎల్లవిషయంబులకు మూలమీవుగాన
సంతతంబును నీగోష్ఠినలుపవలయు
నితరగోష్ఠులునరునకు వృథలు వృథలు।విమల॥ 96

సీ॥ అఖిలలోకాధారుడైన శ్రీరాముండు
నాకురక్షకుండు శ్రీకరముగ
శ్రీకరుండైనయా క్షీరసాగరశాయి
నన్నేలుప్రభువాడు సన్నుతముగ
సన్నుతాంగుండైన జలరుహనేత్రుండు
నానోముఫలమగు జ్ఞానమరిగి
జ్ఞానదివ్యుండైన మౌనీంద్రవంద్యుండు
నాసర్వమనియని భాసురముగ
గీ॥ భాసురంబైన తన్నామభవ్యదీప్తి

భవమహాంధబునందు జిక్కువడియున్న
నాకు వెలుగనియ్యంధు సన్మార్గ మొంగ విమల|| 97

సీ|| ఎల్లవారలకును వెల్ల ...
ల ... నదిహ ... క్కి
చెఱుగువృత్తు ... ముమా ఫుల్
శ్రే ... ర బు మంచి ...
దీనినిస ... బూని ...చిన
దమంతమతప్పులాత్మలకు తెలియు
నిలలోనబూటక ... యుం
చేసి ... జేసి ...

గీ|| ... పాపము ... నా ... సిద్ధి
... కోరిక ... ఉయ ...
... మి దేజముబ్బ
... గుణధా ... ము|| 98

సీ|| మంగళంబగునీకు మ ... రూ ...
... భన బగు నీకుసుందరాంగ
క్షేమమొప్పుదు ... రివాస
... దా ... కలుష దూర
విజయ ... రథి కృష్ణ
... వ ... గరుడగమన
సంతోషమగు నీకు సద్భక్త మందార
పురహరార్చిత దివ్య చరణ యుగళ

గీ|| భోగభాగ్యంబులగు ... యోగివంద్య
వారిరుహపత్రి లోచన ... పురుష
వేదవేద్యమహాభాగ ... పోష
విమలగుణధామ జా ... రా 99

సీ|| అఖిలాఘు కారణంబ జ్ఞానమూ ...

అఖిలాఘ దూరుని హరిభజింప
నతులశోకావహ మజ్ఞానమారదే
ఆనందమయుఁడైనహరిభజింప
నతిభయావహమైన అజ్ఞానమారదే
అరిభయంకరుఁడైన హరిభజింప
వ్యర్థనరోచితంబ జ్ఞానమారదే
పురుషోత్తముండైన హరిభజింప
గీ॥ విమలసుజ్ఞాన మబ్బదే వితతయశుని
హతవిరోధి షడ్వర్గుని హరిభజింప
భవముధన్యంబుగాదె శ్రీపతిభజింప
విమలగుణధామ జానకీరమణ రామ॥ 100

సీ॥ లోకోత్తర చరిత్రులేక పత్నీవ్రతు
లనఘులార్యులు నీతిధనులు ఘనులు
పరమ సాధ్వీమణుల్ గురుపతివ్రతలభి
మానభూషితులును మానవతులు
శ్రేయోభిలాషు లమాయ కాగ్రేసరు
లపమార్గదూరులు యువకవరులు
నంచిత హరికటాక్షామృతాపేక్షను
నొప్పుదురతిభక్తి యుక్తులగుచు
గీ॥ వసుధ జన్మించు టొండెలోపంబుగాక
వేఱుదోష మెఱుంగని సారమతులు
పేంద్రకరుణ శుభములందుచుందురుగాక
మట్టిపూడి నివాసులు మహితయశులు॥

సంపూర్ణము.

పు। నెం	తప్పు	ఒప్పు
2.	క్షిర	క్షితి
8	మహాత్మ్యము	మాహాత్మ్యము
10	విషంబు	విషమును
16	ధర్శ	దర్శ
26	మహానీయులు	మహనీయులు
27	అమోఘలని	అమోఘగని
31	మహానీయు	మహనీయు
38	పద్నముల్	పద్యముల్
38	సత్సంగుతులు	సత్సంగతులు
	గలిగి	గలిగి
	క్షేమజము	క్షేమజమ్ము
40	దేవాలయముతో	దేవాలయములోన
55	కడకు——చేటు	క్రీడకు మిగిలిన గేహములకు
67	భానోదయంబు	భానోదయంబున
	యొవని	యెవరి
72	నినుచు	ననుచు
77	ప్రకాశించు	బ్రికాశించు
78	కున్నబో	కున్నచో
91	నంబుజపుండును	నంబుజాపుండును
93	అతులయాశ్వర్య	నతులితైశ్వర్య
94	మూలముకాన	నాదిమూలములోన
95	కోకలురాలిన	——రాల్చిన
97	మహాంధంబునందు	మహాంధమునందు
32	వ్యభిచారినై	తుంటరివాడనై
39	నపవాదముల్ వేయువారు	రోళ్లు రోకళ్లు విసరువారు

13667